మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## అహ్మదీపూర్ పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా కలెక్టర్



**గజ్వేల్,అక్టోబరు1 (ప్రభాతవార్త):**గజ్వేల్‌మండలం అహ్మదీపూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతిఅకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించగా మెడికల్ ఆఫీసర్ ప్రణయ్‌రాజ్ ఓపి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీచేసి సంతకాలలో తేడా ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది గైర్హాజర్‌అయినసంతకాలుచేసిజీతాలు తీసుకుంటున్నట్లు తన దృష్టికి వస్తే అలా చేసిన వారిపై సాలరీ బిల్ చేసిన వారిపైనా ఇద్దరిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిఎంఅండ్‌హెచ్‌ఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఆసుపత్రిలో రెగ్యులర్‌గా విధులకు రాకుండా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షణీయం?



**రామాయంపేట,అక్టోబర్19,ప్రభాతవార్త :** జిల్లాలోనిఅగ్నిమాపకకేంద్రాలసేవలుహర్ష నీయమని, ఫైర్‌డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు .ఆదివారం రామాయంపేటమండలంలోని అగ్ని మాపకకేంద్రాన్ని కలెక్టర్ సందర్శించార.ఫైర్ స్టేషన్లో, కేంద్రంలోపలు రకాల పరికరాల పనితీరు,వాహనాల ఉపయోగం సిబ్బందిహాజరు పట్టికలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాలసేవలు హర్షనీయమని తెలిపారు.అగ్నిమాపక సిబ్బంది శిక్షణ,పరికరాలు,భవన భద్రతా నియమాలువంటి అంశాలపై అధికారులకు సూచనలుఅందించారు.ఆపద సమయాల్లో ప్రజలనుంచి వచ్చేటు వంటిఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. కలెక్టర్‌వెంట అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

## స్వామి దర్శించుకున్న ఎసిపి సతీష్ కుమార్




: స్వామి వారి చిత్ర పటం అందజేస్తున్న దృశ్యం


**కొమురవెల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** కరీంనగర్ ఎసిపి సతీష్‌కుమార్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ వర్గాలు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు, చిత్రపటాన్ని అందించారు.

**మల్లన్న సన్నిధికి తరలివచ్చిన భక్తులు**

మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికినిత్యకళ్యాణం,పట్నాలువేసిబోనాలుసమర్పించిమొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కఎల్లమ్మకు బోనాలు పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ ఈవో వెంకటేషం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఆయనవెంట ఎఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,సూపరింటెండెంట్‌శ్రీరాములు,ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు,అర్చకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే ఉన్నత ఉద్యోగం సాధించా

### -సన్మాన సభలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సాహితి




అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌గా అవకాశం దక్కించుకున్న దన్నూరి సాహితిని సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే గ్రూప్-1 పరీక్షల్లో సత్తా చాటి అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌గా సేవలు అందించేందుకు ఉద్యోగం సాధించానని దన్నూరి సాహితి పేర్కొన్నారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌గా ఉద్యోగం అందుకున్నసాహితిని ఆదివారం జహీరాబాద్ నియోజకవర్గ మాల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా సన్మానించి అభినందించారు. ఉద్యోగం సాధించేందుకుతనుతీసుకున్న చర్యలపై సాహితి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సీతారామరాజు, ప్రగతి ఆసుపత్రి వైద్యులు విజయలక్ష్మి, అంబేద్కర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు మొగులయ్య గౌతం, ఉపాధ్యాయులు,కవి రామచందర్ భీంవంశీ, దన్నూరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి గోపాల్, మాజీ ఎంపిటిసి సభ్యులు మొగులయ్య, మాల సంఘాల నాయకులు బాలయ్య, డి విఠల్, మచ్చేందర్, బాలరాజ్, ఆకాష్, సవిత్రిబాయి పూలే సంఘం అధ్యక్షులు, టీచర్ సువర్ణ, మాజీ ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్ చెరు



ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సన్మానిస్తున్న సభ్యులు

**పటాన్ చెరు: అక్టోబర్ 19, ప్రభాతవార్త :** మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, జీవనోపాధి కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి తరలి వచ్చి దశాబ్దాలుగా పటాన్ చెరు నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజలందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటూ వారి ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ శివారులో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దీపావళి పర్వదినంపురస్కరించుకొని ప్రతిఏటా ఉత్తర భారతీయులు ఘనంగా నిర్వహించుకునే చట్ పూజ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు ఉత్తర భారతీయులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నామని తెలిపారు. మొదటిసారి ఎంపీటీసీగా ఎన్నికైన నాటి నుండి ఎంపీపీ, మూడుసార్లు పటాన్ చెరు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో వీరి మద్దతు మరువలేనిదని అన్నారు. నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్న ఉత్తర భారతీయులకు ఏదైనా ప్రమాదాలు సంభవించినప్పుడు యాజమాన్యాలతో చర్చించి మెరుగైన నష్టపరిహారాలు అందిస్తున్నామని తెలిపారు. . అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బీడీఎల్ భానూరు సీఐ విజయ్ కృష్ణ, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, రాజన్ సింగ్, రామచంద్రారెడ్డి, సంఘం ప్రతినిధులు సంజయ్ సింగ్, నీరజ్, జై కిషన్, టింకు, రవికుమార్, దిలీప్ గుప్తా, బుగోల్, యోగేష్, పాండే, నరేందర్, పింటూ సింగ్, దినోత్, చోబె, కృష్ణ, పాల్గొన్నారు.

# టపాసుల దుకాణాల్లో భద్రత కరువు

**-ఎలాంటి జాగ్రత్తలు పాటించడంలేదు**
**-అనుమతులు తీసుకున్నాం బరాబర్ అమ్ముతామంటున్న వ్యాపారులు**
**-ప్రమాదంజరిగితేఎవరుబాధ్యత వహిస్తారు**



గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాలు

**గజ్వేల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ప్రతిసంవత్సరందీపావళిపండుగ సందర్భంగా మూడురోజుల ముందే సంబంధితఅధికారులు టపాకాయల దుకాణాలకుఅనుమతి ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం టపాకాయల దుకాణాలు పెరగడంతోపాటు షెడ్డుకు షెడ్డుకు మధ్యకనీసదూరం పాటించకుండా పక్కపక్కనే షెడ్లు వేస్తూ టపాకాయలు నిల్వ చేస్తున్నారు. దీపావళిత పండుగను పురస్కరించుకొని శుక్రవారం నుండేషెడ్లుఏర్పాటుచేసుకొని టపాకాయలు నిల్వ చేసుకున్నారు. ప్రతి సంవత్సరం అధికారులు టపాకాయలు అమ్ముకోవడానికినామమాత్రం అనుమతులు ఇవ్వడంతో టపాకాయల దుకాణదారులు ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా వారికి ఇష్టం వచ్చిన విధంగా టపాకాయలు అమ్ముతున్నారు. ఒక్కో రేకుల షెడ్డులో లక్షల విలువైన టపాకాయలునిల్వచేసివిక్రయిసున్నారు. కనీసంఅక్కడ వాటర్ ట్యాంకర్లను సైతం ఏర్పాటు చేయలేదు. ఫైర్ సేఫ్టీ అసలే లేదు. సుమారు 14 షాపులను ఏర్పాటు చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి సంతోషిమాత ఆలయం సమీపంలో ఊరికి దూరంగా ఉండేది. ప్రతిసంవత్సరం గజ్వేల్ పట్టణం అభివృద్ధి చెందడంతో పట్టణం రూపురేఖలు మారివర్గల్ కమాన్ నుండి మొదలు సంగాపూర్ రోడ్డు వరకు గత ప్రభుత్వంవిఐపి జోన్‌గా ప్రకటించడంతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. అక్కడ టపాకాయలసముదాయం ఏర్పాటు చేయడంతో స్థానికంగాఉన్నప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని బిక్కుబిక్కు మంటున్నారు. టపాకాయల దుకాణాల ముందు ఐఓసి, ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు పక్కనే టీపాయింట్‌లు, సంతోషి మాత దేవాలయంకు వచ్చే భక్తులు, దుకాణ సముదాయాల వెనుక ఇండ్ల మధ్యఅధికారులుటపాకాయల దుకాణాలకు అనుమతివ్వడం శోచనీయం. గతంలోచైనా టపాకాయలను నిషేధించి నప్పటికీ పలు దుకాణాల్లో చైనా టపాకాయలు దర్శనమిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రతి సంవత్సరం వస్తున్న వార్త కథనాలను చూసిచూడ నట్లువ్యవహరిస్తూ అధికారులునామ మాత్రపు అనుమతులు ఇస్తూ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంలో ఆంతర్యమేమిటనిపలువురుప్రశ్నిస్తున్నారు. భయంలేదు, భద్రత అంతకన్నా లేదు, కనీససౌకర్యాలు లేకుండా దుకాణ సముదాయాలను పెట్టడం వల్ల ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. ఇప్పటికైనా ప్రజల మధ్య టపాకాయల దుకాణాలకు అనుమతి ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.



## ఉచిత వైద్యఆరోగ్య శిబిరం..

**రామాయంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** రామాయంపేటమండలం ప్రగతి ధర్మారం గ్రామంలోశనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లీలాగ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో దాదాపుగా 700 నుండి 750 మంది వరకు హాజరయ్యారు.డాక్టర్ నాయక్‌దగ్గరండి వారికి ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకుని దానికి అనుగుణంగా తగిన సలహాలు సూచనలు అందించి గోలీలను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించిన లీలా గ్రూప్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగూరులో గల్లంతైన కుమార్ మృతి

**పుల్‌కల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టులో చేపల వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుడు దాసరి కుమార్ మృతదేహాన్ని ఆదివారం లభ్యమయింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన దాసరి కుమార్ (36) కుటుంబ సభ్యులతో కలిసి సింగూరు గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ చేపలపడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. ఈ నెల 17న ఉదయం నదిలో చేపలు పటేనందుకు వల వేసి మరుసటి రోజు నదిలోకి దిగి వలలో చేపలను తీసుకునేందుకు వెళ్లి నదిలో గల్లంతైన విషయం పాఠకులకు విధితమే. గల్లంతైన వ్యక్తి కోసం గాలించగా 4 రోజుల అనంతరం కుళ్లిపోయిన స్థితిలో కుమార్ మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతదేహానికి సంఘటన స్థలంలో పోస్టు మార్టంనిర్వహించికుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య దాసరి భారతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వజన్ వివరించారు.



## తల్లిదండ్రులు లేరనే బాధ రాకుండా చూసుకోవాలి

**పిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలి**
**ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ హైమావతి**



పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**జీవితంలో ఎంచుకున్న రంగంలో శారీరక మానసిక శక్తిని కూడగట్టుకుని దృఢంగా నిలబడి ప్రతి ఒక్కరికి రోల్ మెడల్‌గా ఉండాలని బాలసదనం పిల్లలకు జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. జిల్లా కేంద్రంలోనిబాలసదనంలో దీపావళి సందర్భంగా పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తల్లిదండ్రులు లేరనే బాధను వారికి రాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పరిష్కరించాలన్నారు. పిల్లలను మీ స్వంత పిల్లల మాదిరే బాగోగులు చూడాలన్నారు. ప్రతి రోజు మెనూ ప్రకారం సమయానికి భోజనం,టిఫిన్,స్నాక్స్ అందించాలని సూపరింటెండెంట్ ప్రతిభను ఆదేశించారు. నీనీ కెమెరాలు రిపేర్ చేయించాలన్నారు.పిల్లలలో అప్యాయంగా

**ముచ్చటించిన : కలెక్టర్ హైమావతి**

బాలసదనం లోని పిల్లలతో జిల్లా కలెక్టర్ హైమావతి అప్యాయంగా ముచ్చటించారు. జీవితంలో ఏం సాధిస్తారని సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మంచి క్రమశిక్షణ, అలవాట్లు అలవర్చుకోవాలని రోజు యోగ లేదా ద్యానం చేయాలన్నారు. చదువు చెప్పే గురువులను బాలసదనంలో సిబ్బందిని పెద్దలందరినీ గౌరవించాలన్నారు. పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం శిశుగృహను సందర్శించి శిశువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పండగ రోజు పిల్లలందరినీ క్యాంపు కార్యాలయానికి తీసుకరావాలని తానే స్వయంగా వంట చేసి భోజనం పెడతానని డిడబ్ల్యుఓ శారదను ఆదేశించారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధర అందించాలి

**యూరియా కోసం రైతులు నానా ఇబ్బందులు పడ్డారు**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**




:పొలం వద్ద సద్ది తింటున్న మహిళతో ముచ్చటిస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి(చిన్నకోడూరు):**యూరియా కోసం సిఎం రేవంత్‌రెడ్డి రైతులను నానా ఇబ్బందులకు గురి చేశాడని...రేవంత్‌రెడ్డి పాలనలో అందరు ఆగం అవుతున్నారని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని గంగాపూర్‌లో పొలం వద్ద సద్ది తింటున్న మొక్కజొన్న మహిళా రైతులతో పాటు గంగాపూర్-మాచాపూర్ మధ్యలో రైతులతో ఆదివారం అత్మీయంగా ముచ్చటించి ఈ సందర్భంగా మహిళా రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి బూతులు..ప్రతి పక్షాల తిట్లపై ఉన్న సోయి రైతుల మీద లేదన్నారు. పత్తి, మొక్కజొన్న రైతుల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోవడం లేదన్నారు.

వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ప్రత్తి, మొక్కజొన్నలు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. బిఆర్‌ఎస్ హయాంలో సకాలంలో మొక్కజొన్నలు, పత్తి కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధరను అందించామని గుర్తు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలకు ఎగనామం పెట్టారని తెలిపారు. రైతులకు 11 గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని తెలిపారు. అనంతరం చిన్నకోడూరు మండల పరిధిలోని ఎల్లాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ తండ్రి ఇటీవల మరణించడంలో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి ఇల్లు ప్రమాద వశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటాననిభరోసా ఇచ్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు కాముని శ్రీనివాస్, రాధాకృష్ణశర్మ, గాజుల బాబు, శ్రీహరి యాదవ్, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

## 22 నుంచి నవంబరు 20 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు : ఈవో వెంకటేశం



**కొమురవెల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల22 నుంచి నవంబరు 20 వరకు దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదేశాలమేరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో వెంకటేశం ఆదివారం తెలిపారు. ప్రతినిత్యం సాయంత్రం6 గంటల నుంచి 8గంటలవరకు సాముహిక దీపోత్సవం,కార్తీకసోమవారాలు ఈనెల 27 నుంచి నవంబరు 17 వరకునవంబరు 5న కార్తీక పౌర్ణమి నవంబరు20 కార్తీకఅమావాస్య రోజులలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్తీక సోమవారాలు, కార్తీకపౌర్ణమి రోజులలో సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కీర్తనలు, హరికథ, బుర్ర కథలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాముహిక దీపోత్సవం సందర్భంగా మహిళలకు ఉచితంగా మట్టి వత్తులు, దీపంనూనె, మహిళలకు ఒక్కరికి కనుం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## మాడ్గి ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసీబి దాడులు

**-42వేల 300 నగదు సీజ్**
**-విలేఖరులతో ఏసీబి డిఎస్పీ సుదర్శన్**





**జహీరాబాద్,అక్టోబరు19, ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధి మొగుడంపల్లి మండలంలోని మాడ్గిపరిధిలోనిజాతీయ రహ దారిపైఉన్నఆర్టీఏచెక్ పోస్టు పైఏసీబిఅధికారులు ఆదివారం తెల్లవారు జాము దాడి నిర్వహించారు. ఏసీబి దాడిలో చెక్‌పోస్టులో అక్రమంగా ఉంచిన 42వేల 3వందల నగదును సీజ్ చేసినట్లు ఎసీబి డిఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఏసీబి డిఎస్పీ సుదర్శన్ మీడియాతో మాట్లాడుతూ మాడ్గి చెక్ పోస్టులో అక్రమంగా వసూళ్లు జరుగుతున్నాయని నమ్మదగిన సమాచారంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ఆర్టీఏ చెక్‌పోస్టుపై దాడులు నిర్వహించామన్నారు. దాడిలో లెక్కకు తేలని 42వేల300 వందల నగదును గుర్తించి సీజ్ చేశామని, దాడి సమయంలో విధుల్లో ఉన్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, ఒక ప్రయివేటు వ్యక్తి తన డ్రైవర్‌తో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పోయే లారీలనుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. సీజ్ చేసిన నగదు విషయమై ఏఎంవిఐ కిరణ్ కుమర్‌ను స్పందించాలని ప్రశ్నించగా సరైన సమాదానం ఇవ్వకుండా దాటుకున్నాడన్నారు.

## వనదుర్గమ్మ గర్భగుడి మూత

రాజగోపురంలోనే పూజలు...



**పాపన్నపేట, అక్టోబర్ 19,** ప్రభాతవార్త :సింగూరు ప్రాజెక్టు నుంచి ఎగువ కు నీటిని వదలడంతో ఏడుపాయల దుర్గమ్మ ఆలయం మళ్లీ మూత పడింది. దీంతో ఆదివారం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఒడి బియ్యం పోసి, బోనాలు తీసి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు శంకర శర్మ, పాట్టిన శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయ సిబ్బంది, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సేవలందించారు.



# ఉప ఎన్నికల వేళ.. పోలీసుల గట్టి నిఘా



**జూబ్లీహిల్స్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** ఉప ఎన్నికల వేళ పోలీసులు నిఘాను మరింత పెంచారు. ఒకవైపు నామినేషన్ల ప్రక్రియ కొన సాగుతున్న నేపథ్యంలో మరోవైపు శాంతిభద్రత లకు ఎలాంటి విఘాతం కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించి అదనపు భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికను సిద్ధం చేస్తు న్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎనిమిది పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న లైసెన్స్‌డ్ తుపాకులతోపాటు రౌడీషీటర్లపై దృష్టిసారించారు.

**145 మంది రౌడీషీటర్లు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది పోలీస్‌స్టేషన్లలో 145మంది రౌడీషీటర్లు ఉన్నారు. ఇందులో అత్యధికంగా బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో 74 మంది రౌడీషీటర్లు ఉన్నారు. బంజారా హిల్స్‌లో 24, మధురానగర్‌లో 19,ఎస్సార్‌నగర్ లో 13, మాసబ్‌ట్యాంక్‌లో 8, జూబ్లీహిల్స్‌లో నలుగురు రౌడీషీటర్లు ఉండగా ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కరూ లేరు. కాగా వీరందరిని ఇప్పటికే బైండోవర్ చేశారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు పాల్పడినా, ఉద్రిక్తతలు ప్రేరే పించేలా మాట్లాడినా అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్‌పై మధురానగర్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ ఉంది. పోలీసులు ఆయనను సైతం ఇప్పటికే బైండోవర్ చేశారు.

**234 లైసెన్స్‌డ్ తుపాకులు**

నియోజకవర్గ పరిధిలో మొత్తం 234 లైసె న్స్‌డ్ తుపాకులు ఉన్నాయి. ఇందులో అత్యధికం గా టోలిచౌకి పోలీస్‌స్టేషన్ పరిధిలో 106 తుపా కులు ఉన్నాయి. బోరబండలో 37, జూబ్లీహిల్స్ లో 27, పంజాగుట్టలో 26, మధురానగర్‌లో 23, ఫిల్మ్‌నగర్‌లో 6, గోల్కొండలో 7, సనత్ నగర్‌లో 2 లైసెన్స్‌డ్ తుపాకులు ఉన్నాయి. వీరందరికి ఇప్పటికే ఆయా పోలీస్ స్టేషన్ల పరిధి లోని అధికారులు నోటీసులు జారీచేయగా 80 శాతం మంది తుపాకులను డిపాజిట్ చేశారు. తుపాకీదారులపై ఎన్నికల సమయంలో ఎలాంటి కేసులు నమోదైనా అలాంటి వారి తుపాకుల లైసెన్సులు రద్దు చేస్తామని ఇప్పటికే పోలీసు అధికారులు తుపాకీదారులకు తేల్చిచెప్పారు.

**57 క్రిటికల్ పోలింగ్ బూత్‌లు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 398982 మంది ఓటర్లుఉండగా ఇందుకోసం 139 లొకేషన్ల లో 407 పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేశారు. లొకేషన్ల వారీగా, బూత్‌ల వారీగా పోలీసు అధికా రులు ఇప్పటికే అధ్యయనం చేశారు. దాదాపు అయిదు పోలింగ్ బూత్‌లు ఉండే లొకేషన్‌లో పోలిసు పికెట్‌ను ఏర్పాటుచేయనున్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా గమనిస్తే ఈ విధంగా ఉన్నాయి.

| పోలీస్ స్టేషన్ | పోలింగ్ బూత్‌లు | క్రిటికల్ పోలింగ్ బూత్‌లు |
|---|---|---|
| జూబ్లీహిల్స్ | 9 | 1 |
| బోరబండ | 44 | 27 |
| మధురానగర్ | 43 | 18 |
| ఫిల్మ్‌నగర్ | 6 | 0 |
| పంజాగుట్ట | 8 | 5 |
| టోలిచౌకి | 13 | 2 |
| గొల్కొండ | 7 | 2 |
| సతన్‌నగర్ | 10 | 2 |

**అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం.**

**చింతమనేని శ్రీనివాస్, డీసీపీ, పశ్చిమ మండలం**

ఉప ఎన్నికల నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియో జకవర్గ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసు కుంటున్నాం. రౌడీషీటర్లపై నిఘా పెట్టడమే కాకుండా తుపాకులు డిపాజిట్ చేసుకున్నాం. గతంలో జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, లొకేషన్లను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘాను, పోలిసు పికెట్‌ను ఏర్పాటుచేస్తున్నాం. నియోజక వర్గంలో ఎలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించినా ముందస్తుగా అనుమతులు తీసు కోవాలి. లేదంటే కేసులు నమోదు చేస్తాం. ఎన్ని కల కమిషన్ నిబంధనల మేరకు ప్రచార వాహ నాలు నిర్దేశిత శబ్దంతోనే ప్రచారం నిర్వహించాలి. సమయం దాటిన తరువాత ప్రచారం నిర్వహిస్తే ఆయా వాహనాలపై కేసులు నమోదు చేస్తాం.

# ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం

**యువకుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు**



**కెపిహెచ్‌బికాలనీ,అక్టోబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మూసాపేట మెట్రోస్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన మహ్మద్ ఇక్కడి ప్రగతినగర్‌లో నివసిస్తూ ఓ ఫ్యాబ్రికేషన్ యూనిట్లో పనిచేస్తున్నాడు. శనివా రం రాత్రి మెట్రో రైలు ఎక్కేందుకు మూసాపేట స్టేషన్‌కు వచ్చాడు. ప్రవేశ ద్వారం వద్ద లగేజీ స్కానింగ్ కోసం బ్యాగును యంత్రంలో పెట్టగా, అందులో అనుమానా స్పద వస్తువు ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమ త్తమై బ్యాగును తనిఖీ చేయగా, అందులో 9 ఎంఎం బుల్లెట్ ఒకటి బయటపడింది. దీంతో భద్రతా సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనం తరం మెట్రో అధికారుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆ బుల్లెట్ యువకుడి వద్దకు ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. కాగా, గత నెల ఇదే మూసాపేట మెట్ర స్టేషన్లో ఓ యువతిపై ఆమె ప్రియుడు బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో మెట్రో స్టేషన్ లో భద్రతా ఏర్పాటపై పయాణికులు ఆందోళన వ్యకం చేస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినవారిపై చర్యలు

**366 మందిపై రూ. 8.56 లక్షల జరిమాన.. 25 మందికి జైలుశిక్ష**

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియమాల ఉల్లం ఘనలను అరికట్టడానికి హైదరాబాదు నగర ట్రాఫిక్ పోలీస్ విభాగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో అబిడ్స్, చిక్కడ పల్లి, సైఫాబాద్, గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబ డిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విచారణ నాంపల్లిలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో కొనసాగింది. ఈ విచారణలో 212 మంది నింది తులు హాజరయ్యారు. వీరిలో 187 మందికి ఒక్కొక్కరికి రూ. 3,100 చొప్పున జరిమానా విధించబడింది. అలాగే 25 మందికి కోర్టు జైలుశిక్ష తో పాటు రూ.99,900 జరిమానా విధించింది. మొత్తం రూ. 6,79, 600 జరిమానా కోర్టు ద్వారా విధించబడింది. అలాగే, సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులలో 147 మంది నిందితులు హాజరయ్యారు. వీరిలో ప్రతి ఒక్కరికి రూ.1,100లు చొప్పున జరిమానా విధించబడగా, మొత్తం రూ. 1,61,700/ జరిమానా విధించబడింది. మైనర్ డ్రైవింగ్ కేసులలో ఏడుగురు నిందితులు హాజరై, ప్రతి ఒక్కరికి రూ. 2,100 చొప్పున జరిమానా విధించబడింది. మొత్తం రూ. 14,700లు జరిమానా కోర్టు ద్వారా విధించబడింది. ఈ చర్యలు ట్రాఫిక్ నియమాలను పాటించక పోవడం వల్ల సంభవించే ప్రమాదాలను తగ్గించడం,ప్రజల్లో ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా చేపట్టబడ్డాయని సెంట్రల్ జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ పేర్కొన్నారు.





గ్రంథాలను ఆవిష్కరిస్తున్న పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

## సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవాలి

**-భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** నేటి యువత భారతీయ సం స్కృతి, సంప్రదాయాలు, ఇతిహాసాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎం తైనా ఉందని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. సువర్చల చారిటబుల్‌ట్రస్ట్ ప్రతినిధులు, పూర్వ దక్షిణమధ్యరైల్వే పూర్వ జన రల్ మేనేజర్ సి.రామకృష్ణ, సి.రవీంద్ర, ట్రస్ట్ అంతర్జాతీయ సంధానకర్త, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో రూపొందించిన అమూల్యమైన గ్రంథాలు, పుస్తకాలను అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ విజ్ఞా ఘని వ్యాస మహర్షి, ఋషులు,మునులు వ్రాసిన విజ్ఞాన ఘని, మన పురాణ, ఇతిహాస గ్రంథా లను యువత సదా చదవాలని అన్నారు. ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలు ప్రచు రించి, దేశ ఆధ్యాత్మికతను, దేశ, విదేశాలలో చాటుతున్న సువర్చల చారిట బుల్ ట్రస్ట్‌ను ప్రతినిధులను ఆయన అభినందించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక విలువలను పరిఢవిల్లడానికి చేస్తున్న కృషి అందరికి ఆదర్శమన్నారు. సంస్కృతిరత్న ధర్మారావు, సువర్చల చారిటబుల్ ట్రస్ట్ దేశ విదేశాలలో నిర్వ హిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

## సదర్ సమ్మేళనం గోడప్రతులను ఆవిష్కరించిన కెటిఆర్



సదర్ సమ్మేళనంకు కేటీఆర్‌ను ఆహ్వానిస్తున్న ఎడ్ల హరిబాబుయాదవ్

**ముషీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఈనెల 22వ తేదీ జరగబోయే సదర్ సమ్మేళనానికి సంబంధించిన గోడప్రతులను మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవిష్కరించారు. ఈమేరకు ఆదివారం కెటిఆర్‌ను కలసిన తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి ప్రతినిధులతో కలసి, ఉపాధ్యక్షుడు యడ్ల హరిబాబుయాదవ్ సదర్‌కు హాజరుకావ ల్సిందిగా ఆహ్వానపత్రిక అందచేశారు. అనంతరం కేటీఆర్ చేతుల మీదగా సదర్ ఉత్సవ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరుణ్, అభినందన్, సాయియాదవ్, వేణుయాదవ్, శంకర్, అజయ్, మల్లిఖార్జున్, విరేష్, త్రినయ్, వినోద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై చిన్నచూపు వద్దు

**కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**




మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** నేడు దేశంలోని ప్రముఖులంతా, పేరు తెచ్చు కున్నవారంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని వచ్చినవారే. పిల్లలకు కానీ, తల్లిదండ్రులకు కానీ ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు వద్దు అని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో అంబర్‌పేట మండల రికగ్నైజ్డ్ స్కూల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఇలాంటి ప్రోత్సాహకరమైన కార్య క్రమాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మంచి పోటీతత్వం పెరుగుతుంది. వారు చేసిన కష్టానికి ఫలితం, గుర్తింపు దక్కిందనే సంతృప్తిని ఇస్తుంది అని అన్నారు. తల్లిదండ్రులే పిల్లలను స్వతహాగా పాఠశాలకు పంపిస్తున్నారు, ఈ మంచి మార్పు సమాజంలో కనిపిస్తుంది, ఇది మన దేశ అభివృద్ధికి శుభసూచకం అన్నారు. తమ పిల్లలు స్వతహాగా తమ కాళ్ల మీద తాము నిలబడేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్స హిస్తున్నారు. పేదలైనా, ధనవంతులైనా చదువు అనేది ముఖ్యమైనదిగా మారింది అని అన్నారు. ఎలాంటి స్కూళ్లలో విద్యార్థులు చదువుతున్నా, వారు సరిగ్గా చదివే విధంగా తల్లిదండ్రులు ప్రోత్స హించాలి, పిల్లలపై దృష్టి పెట్టాలి.

నేడు దేశంలోని ప్రముఖులంతా, పేరు తెచ్చు కున్న వారంతా నాడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని వచ్చినవారే. పిల్లలకుకానీ, తల్లిదండ్రు లకు కానీ ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు వద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్, అంబర్‌పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్, బాగ్‌అంబర్‌పేట్ కార్పొరేటర్ పద్మ వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు జె.రాజ శేఖర్‌రెడ్డి, కార్యదర్శి రవి, కోశాధికారి జి.శోభా రెడ్డి, సలహాదారులు శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవికుమార్, నిరంజన్, చంద్ర మోహన్, సుబ్రహ్మణ్యం, భాస్కర్‌రెడ్డి, సి.వి. రావు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాలో "ఆట" విడుపు.. క్రికెట్‌తో సేదదీరిన సిబ్బంది

**బ్యాటింగ్‌తో అదరగొట్టిన కమిషనర్ రంగనాథ్**

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** నగర ప్రజలకు మెరుగైన జీవ నాన్ని అందించడానికి నిత్యం శ్రమించే హైడ్రా క్రికెట్ ఆటతో శనివారం సేదదీరింది. వర్షాకాలం వరద కష్టాలు తీర్చడంలో తలమునకలైన హైడ్రా క్రికెట్ ఆడి సందడిగా గడిపింది. ప్రభుత్వ భూములు, పార్కులు, చెరు వులు, నాలాలు, రహదారులతో పాటు ప్రజావసరాల ఉద్దేశించిన స్థలాలను కాపాడడంలో క్షణం తీరిక లేకుండా వున్న హైడ్రా సిబ్బంది క్రికెట్ ఆటలో బ్యాటుతో సిక్సర్ల వర్షం కురిపించారు. బౌలింగ్లో పిడుగులాంటి బాల్స్ వేసి వికెట్లు పడగొట్టారు. హైడ్రాలో అసెట్స్ ప్రొటెక్షన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాలు రెండు జట్లుగా రంగంలో దిగి నువ్వా నేనా అనేట్లు క్రికెట్లో పోటీ పడ్డాయి.

హైడ్రా కమిషనర్ రంగనాథ్, అదనపు కమిషనర్ ఎన్. అశోక్ కుమార్, హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, అదనపు కమిషనర్ అడ్మిన్ ఆర్. సుదర్శన్ గారు ఈ జట్లకు నాయకత్వం వహించారు. వీరి నేతృత్వంలోని క్రికెట్ జట్లు నువ్వ నేనా అనేట్లు పోటీ పడ్డాయి. అదనపు కమిషనర్ సుదర్శన్ బౌలింగ్ చేయాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్యచక్కటి సమన్వయంతో బ్యాటింగ్ చేసి పరుగుల వర్షం కురిపించారు. మరో అదనపు కమిషనర్ అశోక్ కుమార్ అంపైరింగ్ చేసారు. ఫతుల్లాగూడాలోని హైడ్రా క్రీడమైదానంలో ఫ్లడ్ లైట్ల కాంతిలో హైడ్రా క్రికెట్ ఆట సందడిగా సాగింది.

# వెలుగుల పండుగ వేళ

**టపాసులు కాల్చడంలో జాగ్రత్తలు తీసుకోండి**



**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త**

దీపావళి అనేది ఆనందాల పండుగ..వెలుగుల పండుగ. ఇంటిల్లిపాదీ ఆస్వాదించే ఆనందాల వేడుక.దీపావళి అంటే దీపాల వెలుగులు, స్వీట్లు, ముఖ్యంగా టపాసులసందడి. ఈ దీపాల పండుగ అంటే పిల్లలకు చెప్పలేనంత సంతోషం.అందరూ బాణసంచా కాల్చి హ్యాపీగా జరుపుకొంటారు. కొంచెం జాగ్రత్త ఉంటే మీరు దానిని మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు.టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తతతోనే ఆనంద దీపావళి జరుపుకోవాలి.చిన్నారులకు పక్కనే ఉండి కాకరపువ్వొత్తులు, చిచ్చుబుడ్లు, భూచక్రాలులాంటి వాటిని కాల్చడంలో పేరెంట్స్, ఇంట్లో పెద్దవాళ్లు సహాయం చేస్తుంటారు. తగు జాగ్రత్తలు చెబుతూ హెచ్చరిస్తూ వారి ఆనందాన్ని కుటుంబ సభ్యులు ఆస్వాదిస్తుంటారు.ఇక యువతీయువకులు అయితే లక్ష్మీ బాంబులు, పెద్ద పెద్ద క్రాకర్స్ కాలుస్తూ పోటా పోటీగా సంబురాలు జరుపుకుంటారు. ఈ క్రమంలో టపాసులు పేల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలంటూ అగ్నిమాపక శాఖ అధికారులు సూచించారు. చిన్నా పెద్ద అంతా కలిసి బాణాసంచా, మతాబులు కాలుస్తూ తమ ఆనందాన్ని పొందుతారు. ఈ క్రమంలో దీపాలం కరణలతో నిర్వహించుకునే దివాళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని,విషాదాన్ని దరిదాపు లకు రానివ్వొద్దని అంటున్నారు అగ్నిమాపక శాఖ అధికారులు. ఈ సందర్భంగా అప్రమత్తతోనే ఆనంద దీపావళిని జరుపుకోవాలని, అందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అటు బాణాసంచా విక్రేతలకు, ఇటు ప్రజలకు వివరించారు.

**టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి..**

-పిల్లలు పటాకాలువేసేటప్పుడు వారిని ఒంటరి గా వదలవద్దు. ఉత్సాహంలో వారు తప్పులు చేసే అవకాశం ఉన్నందున, ఎల్లప్పుడూ వారి పక్కన ఒక పెద్దవారు ఉండేలా చూసుకోండి. ప్రమాదకర మైన బాణసంచా జోలికి వెళ్లక పోవటం ఉత్తమం.

-టపాసులు కాల్చేటప్పుడు పిల్లలకు నైలాన్ లేదా సింథటిక్ బట్టలు కాకుండా త్వరగా మంట లను అంటుకోని కాటన్ దుస్తులు, కొద్దిగా బిగుతు గా ఉండేవి ధరించండి. స్కార్ఫ్‌లు లేదా వదులు గా ఉండే దుస్తులు మంటలను అంటుకునే ప్రమాదం ఉంది.

- బాణసంచాతో ప్రయోగాలు చేయకండి. పొగ ఎక్కువగా వచ్చే వాటిని వాడకండి.

- బాణసంచా కాల్చేటప్పుడు లేదా బిగ్గరగా పేలే క్రాకర్లు కాల్చేటప్పుడు పిల్లలను ఎల్లప్పుడూ సురక్షితమైన దూరంలో ఉంచండి. చిచ్చుబుడ్లు వంటి చిన్న బాణసంచా విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

-విద్యుత్ స్తంభాలు, కరెంట్ తీగలు వద్ద టపాసులు పేల్చొద్దు. నైలాన్ దుస్తులు ధరించి బాణసంచా కాల్చొద్దు.

-ఈ మందుగుండ కాల్చుతున్నప్పుడు ముఖం దగ్గరగా పెట్టొద్దు.ముందు జాగ్రత్తగా బకెట్‌తో నీళ్ల, ఫస్ట్ ఎయిడ్ కిట్ దగ్గర ఉంచుకోవాలి. ఇంట్లో కాకుండా ఆరు బయట బాణసంచా కాల్చాలి.

- డ్రైనేజీల వద్ద టపాసులు పేల్చకూడదు. వాటి నుంచి కొన్ని రకాల కెమికల్స్ వెలువడే అవకాశం ఉంది. మట్టితో తయారు చేసిన ప్రమిదలనే వీలైనంతవరకు వాడాలి.

- మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి లేదా బట్టలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే బాణసంచా కాల్చండి. బాల్కనీలో లేదా ఇంటి లోపల పేల్చడం చాలా ప్రమాదకరం. ఖాళీ పొలం లేదా ఖాళీ స్థలం ఉత్తమ ఎంపిక.

- పూర్తిగా కాల్చని లేదా మిగిలిపోయిన క్రాకర్లను గమనించకుండా వదిలివేయవద్దు. అవి తరువాత మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది. వాటిని నీటిలో నానబెట్టడం ద్వారా లేదా ఇసుకలో పాతిపెట్టడం ద్వారా మాత్రమే పారవేయండి.

- ఒక బకెట్ నిండా నీరు.. అలాగే ఇసుకను సిద్ధంగా ఉంచుకోవడం తప్పనిసరి. నిప్పురవ్వలు లేదా చిన్న మంటలు సంభవించిన వెంటనే వాటిని ఆర్పివేయడానికి ఇవి ఉపయోగపడతాయి.

-ఎమెర్జెన్సీ టోల్ ఫ్రీ నంబర్‌లను తప్పనిసరి గా గుర్తుంచుకోవాలి. ఫైర్ ఇంజిన్ 101, అంబు లెన్స్108. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు దీపావళిని సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవచ్చు.

# పూలమయం గుడిమల్కాపూర్ మార్కెట్

**కొనుగోలుదారులతో కిటకిటలాడిన పూల మార్కెట్...పూలపై వర్షాల ఎఫెక్ట్... అంతగా పలకని పూల ధరలు.**







**మెహిదీపట్నం అక్టోబర్ 19, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూల మార్కెట్ పూలతో నిండిపోయింది. ఎటు చూసినా పూల రాసులే దర్శనమిచ్చాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌కు పూలు పెద్ద మొత్తంలో వచ్చినా ధర మాత్రం అంతగా పలకలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలలో భారీగా వర్షాలు కురవడంతో పూలు ముద్దయి రావడంతో కొనుగోలుదారులు పూలను కొనడానికి పెద్దగా ఆసక్తి చూపలేదని వ్యాపారులు వాపో యారు.పండగల సమయంలో కూడా మామూలు రేట్లతోనే పూలను అమ్మాల్సి వచ్చిందన్నారు. అమ్ముడు పోనటువంటి పూలను పడేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వీటికి తోడు ప్లాస్టిక్ పూలవాడకం పెరిగిపోతుండడంతో పూల ధరలపై ఎఫెక్ట్ పడుతుందని తెలిపారు.గత సంవత్సరంకంటే ఈ ఏడాది పూలు ఎక్కువ మొత్తంలో వచ్చాయని మార్కెట్ అధికారులు తెలిపారు.

**కొనుగోలుదారులతో కిటకిటలాడిన పూల మార్కెట్**

గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూల మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. నగరం నలు మూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా వ్యాపారులు, కొనుగోలుదారులు ఈ మార్కెట్‌కు వస్తుంటారు. దీంతో మార్కెట్ పరిస రాలతో పాటు రహదారులని ట్రాఫిక్ మయంగా మారాయి.

**పూల ధరలు కిలోల్లో...**

బంతి రూ. 80, చామంతి రూ. 150, రూ. లిల్లీ 90, రూ. కనకాంబరం 600, రూ. గులాబీ 200, రూ. కాగడ 250, మల్లె మొగ్గలు రూ. 500, టైగర్ రూబీ రూ. 170

## అదరగొట్టిన బ్లాక్‌హాక్స్..32తో బెంగళూరుపై ఘన విజయం

**ప్రైమ్ వాలీబాల్ లీగ్ సీజన్ 4**



విజయం సాధించిన బ్లాక్‌హాక్స్ జట్టు

**హైదరాబాద్ అక్టోబరు 19, ప్రభాతవార్త :** ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) లో ఆతిథ్య జట్టు హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ అదరగొట్టింది. సీజన్లో వరుసగా ఐదు విజయాలు సాధించి అజేయంగా నిలిచిన బెంగళూరు టార్పెడోస్‌ను చిత్తు చేసింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో బెంగళూరు టార్పెడోస్‌పై హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ 32తో విజయం సాధిం చింది. ఐదు సెట్ల పాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో 1513తో తొలి సెట్లో బెంగళూరు పైచేయి సాధించినా.. ఆ తర్వాతి వరుస సెట్లలో 1510, 1816తో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ మెరిసింది. నాల్గో సెట్లో బెంగళూర్ 16 14తో పుంజుకున్నా నిర్ణయాత్మక ఐదో సెట్లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ 15 11తో దంచికొట్టింది. సీజన్లో మూడో విజయంతో పాయింట్ల పట్టికలో బ్లాక్‌హాక్స్ ఐదో స్థానానికి చేరుకుని సెమీఫైనల్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. బ్లాక్‌హాక్స్ ఆటగాళ్లలో శిఖర్ సింగ్, యుడి యమమోటో అద్భుతంగా ఆడారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మెరుపు విజయం సాధించిన బ్లాక్‌హాక్స్ ఆటగాళ్లను ఆ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్, బెంగళూర్ మ్యాచ్‌కు ప్రముఖ పాప్ సింగర్ స్మిత హాజరై అభిమానులను అలరించారు.





ఇందిరాపార్కు వద్ద జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న యాదవ సామాజికవర్గం, దున్నపోతుల విన్యాసాలు

# పల్లె ప్రగతికి ఎమ్మెల్యే చేయూత

## ధర్మతండాలో రహదారి పనులు ప్రారంభం

**నందిగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాకు వెళ్లే రహదారి మరమ్మత్తు పనులకు మాజీ వార్డ్ సభ్యుడు సుక్యానాయక్ ఆదివారం శ్రీకారం చుట్టారు. సంఘీగూడ రహదారి నుండి ధర్మ తండాకు వచ్చే రహదారి గోతులమయమై వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఈ దుస్థితిపై షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారంతో రహదారి గోతులను పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టారు.



ధర్మతండాలో రహదారి మరమ్మత్తుపనులు ప్రారంభమైన దృశ్యం

## మైనంపల్లి హన్మంతరావు కలిసిన టి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బృందం



హైద్రాబాద్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసిన టి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బాధ్యులు తదితరులు

**నర్సాపూర్,అక్టోబర్ 19 , ప్రభాతవార్త:**
మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో విలీనం చేయాలని, అదేవిధంగా జిల్లా కేంద్రంలో పి ఆర్ టి యు టీఎస్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా బృందం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఆదివారం పి ఆర్ టి యు టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు మేడి సతీష్ రావు, సామ్యా నాయక్, గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బృందం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సిరిసిల్ల జోన్లో ఉండటంవల్ల జిల్లాలోని విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగుల పదోన్నతులలో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నర్సాపూర్ ప్రచార సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్లో కలుపుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ హామీ మేరకు మెదక్ జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని వారు కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు పెండింగులో ఉన్న బిల్లులను త్వరగా మంజూరు చేయాలని వివిధ రకాల ఉపాధ్యాయ సమస్యలను, జిల్లా కేంద్రంలో పి ఆర్ టి యు టిఎస్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు దృష్టికి తెచ్చి వినతి పత్రం ఇచ్చారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు వినతి చేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా సభ్యుల బృందం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో
### 21న అమావాస్య అన్న సమర్పణ కార్యక్రమం



హనుమాన్ ఆలయంలో పూజలందుకుంటున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి

**నర్సాపూర్,అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 21న మంగళవారం అమావాస్య రోజున అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి హరి ప్రసాద్ శర్మ, ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రతి నెల అమావాస్య రోజున శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయంలో అన్నదాతల సహకారంతో అమావాస్య అన్నప్రసాద సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 21వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాద సమర్పణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి పంచామృతాభిషేకం సింధూర లేపనం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు నైవేద్య సమర్పణ చేసినానంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఈ నెల అమావాస్య అన్న ప్రసాద్ సమర్పణ దాతలు గ్లాండ్ ఫామ్ అల్లిపూర్ ఏ కె అనంత కుమార్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో విచ్చేసి సేవా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదించిన మహా ప్రసాదం అన్న ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్ లు కోరారు

## బిసి బంద్ పట్ల ఉద్యోగుల సంఘం హర్షం



**నర్సాపూర్,అక్టోబర్ 19 , ప్రభాతవార్త:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ బిసి బంద్ కు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయడం పట్ల నర్సాపూర్ డివిజన్ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కే శేషాచారి తో పాటు బీసీ ఉద్యోగ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ లో నర్సాపూర్ డివిజన్ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. శేషచారి మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే స్థానిక సంస్థల్లోనే కాకుండా విద్య ఉద్యోగ అవకాశాలలో, చట్ట సభలలో శాసనసభలలో ఉద్యోగ ప్రమోషన్లలో వెనుకబడిన జాతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ మేరకు కచ్చితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల కోసం ఎలాంటి లోటు పాట్లు లేని ఆమోదయోగ్యమైన చట్టం తేవాలని కోరారు. ఈ బిసి బంద్ విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ డివిజన్ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శేష చారి తో పాటు జిల్లా బాధ్యులు నరేందర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి కృష్ణ, డివిజన్ ఉపాధ్యక్షులు పండరిపాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి లేదు
### జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రతిసోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 20న సోమవారంప్రభుత్వ సెలవు దినం సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్‌కు ఎవరు రావొద్దని తెలిపారు.

# కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా చేయాలి

## మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తరలించరాదు
### శ్రీవెంకటేశ్వర దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ



కొడంగల్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొడంగల్,అక్టోబరు 19ప్రభాతవార్త :** మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తరలించి కొడంగల్‌కు అన్యాయం చేయరాదంటూ కెడిపి,జేఏసీ అద్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కెడిపి,జేఏసీ కన్వీనర్ కొట్రికె లక్ష్మీనారాయణగుప్త,కోకన్వీనర్లు గంటి సురేష్ కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,రమేష్‌బాబు,ఎస్‌ఎం.గౌసన్ తదితరులు మాట్లాడుతూ మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.అన్ని అర్హతలు ఉన్న కొడంగల్‌ను ఎడ్యూకేషన్ హాబ్‌గా చేయాలని వారు డిమాండ్ చేశారు.కొడంగల్‌లో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాల,సమీకృత గురురుకులాల తరలింపును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల ఏర్పాటుతో కొడంగల్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతో ఆశతో ఉంటే తరలింపుతో నిరాశకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెడిపి సభ్యులు అనంద్‌లాహోటి,నందారం రాజేందర్, పవన్‌లాహోటి,సూర్యానాయక్,శీకర్,రవినాయక్,భీమ్‌రాజ్,ఎర్రన్‌పల్లి వెంకటయ్య,ప్రవీణ్,శివకుమార్, కిషన్‌సింగ్ ,పకీరప్ప, శ్రీనివాస్ ,దేవరాజ్,అరవింద్,పాండ్యానాయక్,శేఖర్ పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ సేవలు

## చల్లంపల్లి గ్రామంలో విజయవంతమైన మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు

**కడ్తాల్, అక్టోబర్ 19, ప్రభాత వార్త :** పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు కొనసాగుతున్నాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కడ్తాల మండలం చల్లంపల్లి గ్రామంలోఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన (ఐదవ) ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నిపుణులైన వైద్యుల చేత వైద్య శిబిరంలో పరీక్షించి రిపోర్టు ఆధారంగా అవసరమైన వారికి ఉచితంగా ఆర్గానిక్ కిడ్స్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే మా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలతో ప్రతి కుటుంబానికి అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు.

చల్లంపల్లి గ్రామంలో మా ఐదవ క్యాపు ఉచిత పరీక్షలో దాదాపు 300 మంది వరకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించామని, అలాగే నిపుణులైన వైద్య బృందంతో వారికి తగిన సలహాలు సూచనలు అందిస్తూ వారికి ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేశామని, ఇంత పెద్ద ఎత్తున క్యాంప్ సేవలు వినియోగించుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతాయని తెలిపారు.



పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, చల్లా మాధవ రెడ్డి, గోసుల తిరుపతి రెడ్డి, పర్వతాలుయాదవ్, నాయిని నరేందర్, చల్లా అమర్నాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు , మాలే శ్రీశైలం గౌడ్, గడ్డం వెంకటేష్, మర్ల శ్రీశైలం యాదవ్, పోతుగంటి అశోక్, మాలే రాములు గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం సిబ్బందికి రూ.40 వేలు వేతనాలు అందజేత
### త్రీబుల్‌ఆర్ బ్రదర్స్ ఔదార్యం..!

**నందిగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త త్రిబుల్ ఆర్ బ్రదర్స్ రేగొండ రవీందర్ రెడ్డి శనివారం హనుమాన్ దేవాలయ పురోహితులు, సేవకులకు అక్టోబర్ నెల వేతనాన్ని షాద్నగర్ మాజీ ఏఎంసీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి గారికి రూ.40 వేలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి సేవలను అభినందిస్తూ శాలువవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్రెడ్డి, ధారలింగం, ఎదిరే శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



హనుమాన్ దేవాలయ పురోహితుల, సేవకుల వేతనం అందజేస్తున్న ఆర్ రవీందర్ రెడ్డి

# అన్ని దానాలలో అన్నదానం మహాదానం

### ..టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

**పెద్దేముల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** అన్ని దానాలలో అన్నదానం మహాదానమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారా సింగ్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం రేగొండి గ్రామంలో నిర్వహించిన మైసమ్మ దేవాలయ వార్షికోత్సవాలకు ఆయన హజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ శాఖమొల్ల శివకుమార్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవచింతన కలిగియుండాలని అన్నారు. భగవంతుడ్ని నమ్మిన ప్రతిఒక్కరికి కష్టాలు దూరమై సుఖాలు ప్రాప్తిస్తాయని అన్నారు. దేవాలయ వార్షికోత్సవాలలో శివకుమార్ అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. సమాజసేవకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, గంగసారం హర్షవర్ధన్‌రెడ్డి, ఇందూరు మహేష్, కొండాపూర్, చైతన్యనగర్ మాజీ సర్పంచులు కొమిరె చంద్రయ్య, అంజిలయ్య, సీనియర్ నాయకులు కోనేరు మానెయ్య, పుల్లమొల్ల బందెప్ప, పాపయ్య, మహదేవి, జంగాల లింగేష్, కూర మల్లేష్, అశోక్ కుమార్, కొలుకుంద వెంకటయ్య, కూర యాదయ్య, డీలర్ లాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధారాసింగ్

# తూంకుంటలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత దుస్తుల పంపిణీ

### జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

**శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తూంకుంట మున్సిపాల్టీ పారిశుధ్య కార్మికులకు ఉచితంగా బట్టలను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన పారిశుద్య కార్మికులకు ఉచితంగ బట్టలను పంపిణీ చేశారు. ప్రజాసేవలో ముందుంటున్న తోటకూర వజ్రేశ్‌యాదవ్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని తూంకుంట మున్సిపాల్టీకి చెందిన సుమారు 150మంది పారిశుద్య కార్మికులకు బట్టలను పంపిణీ చేసినట్లు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ శ్రీసీతారామ ఆలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, ధర్మకర్త జి.హరికృష్ణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గట్టు ప్రదీప్‌కుమార్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు పి.సాయిమనీష్, మణి తేజ, తదితరులు పాల్గొన్నారు.

**..దేవరయాంజాల్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరం..**

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, దేవరయాంజాల్ రామాలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, డాక్టర్లు శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. గుండ్లపోచంపల్లి శ్రీమేరు హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్లు జి.నరేశ్, ఎల్ ధీరజ్, తేజస్విని, సిబ్బంది కె.అవినాష్, పిలిప్స్ జార్జ్ బి.రమేశ్, వి.శ్రీకాంత్, పి.సారిక, బి.శ్యామల, రోమనికోచ్, మోనికా హజోంజ్‌లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 95మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగ మందులను పంపిణీ చేశారు.



తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్య కార్మికులకు ఉచితంగ దుస్తులను పంపిణీ చేసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకుల దృశ్యం

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్ గౌడ్, ధర్మకర్త వి.మురళిగౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ యాదవ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, నాయకులు ఎం.సాయి కుమార్, పి.సాయి మనీష్, పి.మణ తేజ్, పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్న బిజెపి నేతలు



**ములుగు, అక్టోబరు 19 (ప్రభాతవార్త):**
అక్రమంగా కంటైనర్‌లో గోవులను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదివారం పట్టుకున్నారు. ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా నుండి హైద్రాబాద్‌కు 150గోవులను కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తుండగా విషయం తెలుసుకున్న ములుగు మండల బిజెపి అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో గో రక్షక్ దళ్, భజరంగ్‌దళ్, బిజెపి కార్యకర్తలు వంటిమామిడి వద్ద కంటైనర్‌ను అడ్డుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న గోవులను ములుగు పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో గోవులను యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గోశాలకు తరలించారు.

## దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**-ఎస్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ సుల్తాన ఉమర్**

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):**
మానవ జీవితంలో చీకటి అనే అజ్ఞానం తొలగించి జ్ఞానము అనే వెలుతురు నింపేది దీపావళి పండుగ అని ఎస్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. దీపావళి పండుగను పిల్లలు, యువతులు, కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. పండుగ రోజున బాణాసంచా కాల్చడం జరుగుతుందని, బాణాసంచా కాల్చే సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## వడ్డీలేని రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



కిదుమత్ బ్యాంక్ సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ సైదా నాయక్

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: పట్టణంలోని** కిద్మత్ బ్యాంక్ చిరు వ్యాపారులకు అందిస్తున్న వడ్డీలేని రుణాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఎస్‌పి సైదా నాయక్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మహంకాల్ ఫంక్షన్ హాల్‌లోఏర్పాటు చేసిన కిద్మత్ బ్యాంక్ జనరల్ బాడి సమావేశంలో డిఎస్‌పి పాల్గొని ఖాతాదారులకు పలు సూచనలు చేశారు. బ్యాంక్ నుంచి రుణాలు అందుకున్న వారు క్రమం తప్పకుండా రుణాలను తిరిగి చెల్లిస్తూ బ్యాంక్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాల్సి ఉంటుందన్నారు. బ్యాంక్‌లో డిపాజిట్ చేసిన ఖాతాదారులకు సరైన సమయంలో తిరిగి చెల్లించాలని బ్యాంక్ దారులకు సూచించారు. బ్యాంక్ ఎండి ఇక్బాలన హుస్సేన్ మాట్లాడుతూ తమ కిద్మత్ బ్యాంక్ 6500 మంది ఖాతాదారులతో 15 కోట్ల టర్నోవర్‌తో నడుస్తోందని గుర్తు చేశారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు. సమావేశంలో ఇక్బాల్ మోయుద్దిన్ ముంతాజన, రఫీయోద్దిన్, ఎండి నసీరుద్దీన్, ఆయూబ్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## పెంటప్ప పార్థీవ దేహానికి నరోత్తం నివాళులు



న్యాల్‌కల్, అక్టోబరు 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని చాల్కి గ్రామ మాజీ సర్పంచ్ రాజేష్ తండ్రి పెంటమ్మ మృతి చెందినట్లు తెలుసుకున్న ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం చాల్కి గ్రామానికి చేరుకుని పెంటప్ప పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.నరోత్తంవెంటమాజీ సర్పంచ్ స్వామిదాస్, చంద్రశేఖర్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, అజంపటేల్,రియాజుద్దీన్, అమృత్, ప్రేమ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీ విజేత జట్టుకు బహుమతులు



**పుల్‌కల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముద్దాయిపేట గ్రామంలో ఉమ్మడి పుల్‌కల్ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను యంగర్స్ యూత్ ముద్దాయిపేట ఆధ్వర్యంలో నిర్వమించారు. క్రీడా పోటీల్లో 12 జట్లు తలపడగా ఫైనల్‌లో ముద్దాయిపేట, అంగడిపేట జట్లు తలపడగా అంగడిపేట జట్టుపై ముద్దాయిపేట జట్లు గెలుపొందింది. విజేత జట్టుకు మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు ముద్దాయిపేట మాజీ సర్పంచ్ మాచర్ల విజయ్‌కుమార్ బహుమతిని, కప్పును అందచేసి జట్టు క్రీడాకారులు అరవింద్, విజయ్, సౌజన్, సంగమేష్, స్వరూప్, క్రిష్ణలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామయువకులుదత్తాత్రేయ, దుర్గేష్, మల్లేశం, బిక్షవతి, వీరేశం,మన్మద్‌నరహరి, విశ్వనాథం, అంజయ్య, సత్యనారాయణలు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.



చౌటకూరు సిఎస్ఐ చర్చిలో యూత్ సండే ప్రత్యేక ప్రార్థనల దృశ్యం

## సిఎస్ఐ చర్చిలో యూత్ సండే ప్రత్యేక ప్రార్థనలు

**చౌటకూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం యూత్ సండేను పురస్కరించుకుని ప్రెస్బిటర్ ఇంచార్జి గురువులు రెవ యం రవికుమార్ సుధర్మ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. క్రియారూపక పరిచర్యలో క్రీస్తుతో యువత అనే అంశంపై మానస గారు దేవుని వాక్యాన్ని బోధించారు. ఈ సందర్భంగా యూత్ నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆరాధనకు వచ్చిన యత్ సభ్యులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాస్టరేట్ సెక్రటరీ కె గాబ్రియేలు, ట్రెజరర్ బి మాణిక్యం, సంఘం పెద్దలు బి దేవయ్య, పోచయ్య, మత్తయ్య, దావీదు, చర్చి స్టూవర్ట్ డి ప్రేమ్‌కుమార్, కమిటి సభ్యులు జి కరుణాకర్, బి ప్రభుకిరణ్, బి పురుషోత్తం, డి శివకుమార్, లోకల్ యూత్ సెక్రటరీ బి చక్రపాణి, యూత్ సభ్యులు డి అశోక్, ప్రసన్న, నవీన్, సుకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాలపై యువకుల ఆసక్తి

**మనూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** పెద్దల నానుడి అయిన ఆరోగ్యమే మహాభాగ్యంపై యువకులు ఆసక్తి కనబరుస్తున్నారు. తెల్లవారు ఏ మారుమూల గ్రామాన్ని సందర్శించినా యువకులు వాకింగ్ చేస్తూ, విశాల ప్రదేశాల్లో యోగ ఆసనాలు వేస్తూ యువకులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న దృశ్యాలు మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని బెల్లాపూర్, దోసపల్లి, బాదల్‌గావ్, పుల్‌కుర్తి, దవ్వూర్, మైకోడ్ తదితర గ్రామాల్లో కానవస్తున్నాయి. కలుషితమైన ఆహారాన్ని తీసుకోవాల్సి వస్తుండటంతో చిన్న పెద్ద తేడా లేకుండా అనారోగ్యాలకు (బిపి, షుగర్, మోకాళ్ల నొప్పులు లాంటివి) గురవుతుండటంతో నిత్యం ఉదయం విధిగా వాకింగ్ చేయాలని, సాయంత్రం వీలయితే చేయాలన్న ఆలోచనలో యువత ఉన్నారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మండల కేంద్రమైన మనూర్ శివారులోని 161వ జాతీయ రహదారిపై వందల సంఖ్యలో యువకులు వాకింగ్, జాగింగ్, యోగాసనాలు వేస్తూ కానవస్తున్నారు.



మనూర్‌లో తెల్లవారు జాము యోగ ఆసనాలు వే స్తున్న

### శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన నగేష్ శెట్కార్

**మనూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్ గ్రామానికి చెందిన మార్పలి శివారెడ్డి అనారోగ్యంతో అనంత లోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష కుమార్ శెట్కార్ ఆదివారం గ్రామానికి చెరుకుని శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు నగేష్ శెట్కార్ భరోసా కల్పించారు. నగేష్ శెట్కార్ వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారి, మాజీ సర్పంచ్ అంజయ్య, సంజీవ్‌కుమార్, సతీష్, మోహన్‌రెడ్డి, ధర్మారెడ్డి, కొండల్‌రెడ్డి, సంగమేష్ తదితరులు ఉన్నారు.



శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నగేష్‌కుమార్ శెట్కార్

### మృతురాలు విద్యార్థిని కుటుంబానికి హరీష్‌రావు పరామర్శ

**కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ కుకునూరుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లం ఐలయ్య కూతురు, 8వ తరగతి విద్యార్థి మేఘన ప్రమాదవశాతు రోడ్డు ప్రమాదం జరిగి చికిత్స పొందుతు గత రెండు రోజులు క్రితం మృతి చెందింది. విషయంన తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అదివారం ఐలయ్యను కుకునూరుపల్లికి వచ్చి పరామర్శించి ఓదార్చరు, ధైర్యంగా ఉండాలని సూచించారు. అయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అయన వెంట స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రైతు బందు సమితి రాష్ట్ర నాచకులు దేవి రవీందర్. మాజీ సర్పంచులు బచ్చలి మహిపాల్, కిరణ్ కుగమర్‌చారి, కొండపాక పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, అనంతుల నరేందర్, కాన్గుల కర్ణాకర్, భూమలు గౌడ్, ఈగ స్వామి, కంకనాల మల్లేశం, దేవి నర్సింలు, పిస్క అమర్, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తితోనే మానవాళికి ముక్తి

### పంచగమ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ కాశీనాథ్ బాబా

**నారాయణఖేడ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** భక్తితోనే మానవాళికి ముక్తి లభిస్తుందని పంచగామ నాగేశ్వర దేవాలయం ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీ కాశీనాథ్ బాబా పేర్కొన్నారు. ఆదివారం మాస శివరాత్రి పురస్కరించుకొని పంచవటి నాగేశ్వర దేవాలయం ఆవరణలో నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు. ప్రతి ఒక్కరు కూడా చెడు అలవాట్లు విడనాడి మంచి మార్గం వైపు జీతాన్ని కొనసాగించి జీవితం సాగించాలన్నారు. ప్రతి ఒక్కరు కొంత సమయం భక్తి . భజన లాంటి కార్యక్రమాలకు కేటాయించాలన్నారు. ప్రతి ఒక్కరు తోటి సమాజానికి ఎంతోకొంత సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మహారాజ్. మల్లయ్య స్వామి. పరిసరాల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఠాధిపతి శ్రీశ్రీ కాశీనాథ్‌బాబా

# టపాసుల దుకాణాలను పరిశీలించిన ఫైర్ అధికారులు



సదాశివపేటలో టపాసుల దుకాణాలను పరిశీలిస్తున్న ఫైర్ అధికారి బిక్షపతి

**సదాశివపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** టపాసులు దుకాణాలను ఫైర్ ఆఫీసర్ బిక్షపతి ఆదివారం నాడు పరిశీలించారు. టపాసుల దుకాణాలలో గోదాములలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున ప్రాణహాని జరుగుతుందని అందువలన దుకాణదారులు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఫైర్ ఆఫీసర్ బిక్షపతి అన్నారు. కరెంటు సంబంధించి లూస్ కలెక్షన్ ఉండకుండా చూసుకోవాలని కొనుగోలుదారులు దగ్గరగా ఉండి సిగరెట్ వెలిగించి అగ్గిపుల్లలు పడివేసే అవకాశం ఉన్నందున వారిని గమనిస్తూ ఉండాలని ఆయన అన్నారు. గత సంవత్సరం సదాశివపేటలోని శంభు లింగేశ్వర మందిరం వద్ద గల ఖాళీ స్థలంలో 12 తాత్కాలిక ఫైర్ వర్క్ షాపులకు అనుమతించామని ఈ సంవత్సరం 18 షాపులకు అనుమతించామని సంబంధిత స్థల ఆఫీసర్ పూజారి బసవరాజ్ అన్నారు. ఫైర్ సేఫ్టీ అధికారులు సూచించిన నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోబడునని వారు అన్నారు. ఫైర్ ఆఫీసర్ బిక్షపతి వెంట ఫైర్ మాన్ అశ్వత్ ఉన్నారు.

# కేతకి ఆలయానికి విరాళంగా ఎకరం భూమి

### -దాతను సన్మానించిన ఆలయ కమిటి

**ఝరాసంగం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి కర్నాటక రాష్ట్రం బీదర్ జిల్లా హుమ్నాపూర్ గ్రామానికి చిద్రి దత్తుకుమార్ ఒక ఎకరం 1 గుంట భూమిని విరాళంగా అందచేశారు. ఆలయానికి ఎదురుగా సర్వే నంబర్ 12ఆ, 8లో 1 ఎకరం 1 గుంట విస్తీర్ణంలో ఉన్న భూమిని కర్ణాటక మాజీ మంత్రి రాజశేఖర్ పాటిల్ సమక్షంలో ఆలయ కమిటికి సంబంధిత భూమి పాత్రాలు అందచేశారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దాతకు, మాజీ మంత్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, ఆలయ ఈఓ శివరుద్రప్ప, పి హన్మంత్‌రావు పాటిల్, ఆలయ ధర్మకర్తలు కె మల్లికార్జున్, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




శ్రీకేతకి ఆలయానికి భూమిని విరాళంగా అందచేస్తున్న కర్ణాటక భక్తులు దత్తుకుమార్

# దేవాలయాల అభివృద్ధికి కృషి

### పెద్దమ్మతల్లి నూతన దేవాలయానికి 1,01,116 విరాళం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, అక్టోబర్ 19 ప్రభాత వార్త :** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో నూతనంగా పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 1,01,116 విరాళం ఆదివారం రోజున ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాలు ఆధ్యాత్మికతకు ప్రతీకలు దేవాలయ అభివృద్ధి అంటే గ్రామ అభివృద్ధికే పునాది ప్రతి గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పడితే ప్రజల్లో ఐకమత్యం, సానుకూల దృక్పథం పెరుగుతాయి అని అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, నక్క వెంకటేష్ గౌడ్, బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ చారి, విశాల్ గౌడ్, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, యాదగిరి, కాంతారావు, గోపాల్ , ఆంజనేయులు, యాదిరెడ్డి, మహేష్ సాయి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దృశ్యం

# వెంటాడుతున్న విద్యుత్ సమస్యలు

### -పట్టించుకోని విద్యుత్ అధికారులు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ప్రమాదకరంగా మారి ప్రాణాలు హరీ అంటున్నా విద్యుత్ అధికారులకు కనికరం రావడం లేదు. విద్యుత్ సమస్యలు తాండవిస్తున్నా సమస్యల నివారణకు విద్యుత్ అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో అన్నదాతల పరిస్థిఇ ఆగమ్య గోచరంగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు నేల వంక చూస్తున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామ శివారులో రైతులు పంటలను సాగు చేసుకుంటున్న వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ స్థంభాలు వంగిపోవడం, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు నేలను తాకేందుకు సిద్ధంగా ఉన్న దృశ్యాలు ప్రజలకు కానవస్తున్నా విద్యుత్ అధికారులకు కనిపించకపోవడం పట్ల అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మోర్గి మోడల పాఠశాల పరిసరాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని శ్యామా నాయక్ తండాలో ఆదివారం కరెంటు షాక్తఓ ఆవు మృతి చెందడంతో ఆవును సాకుతున్న కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. మూగజీవాలు మృత్యవాత పడుతున్నా విద్యుత్ అధికారులకు స్పందన రాకపోవడం సరికాదని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంభాలను, విద్యుత్ వైర్లను సరిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ముక్తాపూర్‌లో విద్యుత్ ప్రమాదంతో మృతి చెందిన ఆవు దృశ్యం

### గజ్వేల్‌లో ఉత్కంఠభరితంగా

## పద్మశాలి సంఘం ఎన్నికలు

### -అధ్యక్షునిగా గెలుపొందిన బొల్లిబత్తుల దేవదాసు

**గజ్వేల్, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని పద్మ శాలి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్ని కలు కొనసాగాయి. మున్సిపల్ పరిధిలోని మొత్తం 1691 మంది ఓటర్లు ఉండగా 1164 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన తలకొక్కుల దుర్గాప్రసాద్‌కు 499 ఓట్లు రాగా బొల్లిబత్తుల దేవదాసుకు 655 ఓట్లు రావడంతో 156 ఓట్ల మెజార్టీతో దేవదాసు అధ్యక్షునిగా గెలుపొందారు. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన తుమ్మ నర్సింలుకు 506 ఓట్లు రాగా కోట కిషోర్‌కు 649 ఓట్లు రావడంతో కిషోర్ 143 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి పదవికి గాడిపల్లి విజయ్‌కుమార్ 497 ఓట్లు రాగా గాడిపల్లి ఎల్లంరాజుకు 652 ఓట్లు రావడంతో ఎల్లంరాజు 157 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సహాయ కార్యదర్శి పదవికి పోటీచేసిన సబ్బని నరేష్‌కు 570 ఓట్లు రాగా పాశికంటి శ్రీనివాస్‌కు 582 ఓట్లు రావడంతో పాశికంటి శ్రీనివాస్ 12 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కోశాధికారి పదవికి పోటీచేసిన సూరం లింగంకు 469 ఓట్లు రాగా దేవసాని హనుమాన్‌దాస్‌కు 684 ఓట్లు రావడంతో 215 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల నిర్వాహకులు తలకొక్కుల రాజు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు పద్మశాలి ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బొల్లిబత్తుల దేవదాస్‌కు నియామకపత్రం అందజేస్తున్న తలకొక్కుల రాజు



## ఓం ప్రకాష్‌ను సన్మానించిన చంద్రకాంత్

**నాగల్‌గిద్ద, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఇటీవల డాక్టరేట్ పట్టాను అందుకున్న డాక్టర్ డి ఓం ప్రకాష్‌ను కర్ణాటకలోని బీదర్ పట్ట ణంలో స్థిరపడిన మండలంలోని మోర్గి గ్రామానికి చెందిన కోటలే చంద్రకాంత్ ఆది వారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోటలే పవన్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండల పరిధి కామారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... కామారం గ్రామానికి చెందిన సాలమ్మ (50), తన పొలంలో హార్వెస్టర్ తో వరి కోసి ట్రాక్టర్లు నింపుతున్నారు. ఆ సమయంలో హార్వెస్టర్ డ్రైవర్ స్వామి నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ వెళ్లి సాలమ్మను బలంగా ఢీకొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త సిద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండల పరిధి గవలపల్లి చౌరస్తా వద్ద ఆదివారం నాడు చోటుచేసుకుంది. చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మేకల బెన్ని కుమార్ (58), తోపాటు అతని సోదరుని కుమారుడు దాసరి రిచర్డ్ తో కలిసి శనివారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై చేగుంట వైపునకు వెళ్తున్నారు. గవ్వలపల్లి చౌరస్తా వద్దకు రాగానే అదే క్రమంలో ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనం వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న మేకల బెన్ని కుమారుకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు మేడ్చల్ లోని సంప్రద ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మేకల బెన్ని కుమార్ శనివారం మృతి చెందాడు. దాసరి రిచర్డ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

### మండల బిసి సంఘాల కమిటీ కన్వీనర్‌గా పూలపల్లి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్‌గా పూలపల్లి యాదగిరి యాదవును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్ గా పోగుల రాజు, శ్రీనివాస్, చంద్రం, రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, రాములు, యాదవ్ రాజు, శ్రీనివాస్, వెంకట్ గౌడ్, చంద్రశేఖర్, వడ్ల శ్రీనివాస్, బందరు నాగభూషణం, ప్రవీణ్, శాంతారామ్, దర్జీ శివుడు, అక్బర్, బాబు తదితరులను ఎన్నుకున్నారు.



రేజింతల్‌లో జూదరులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## రేజింతల్‌లో జూదరుల అరెస్టు

### -15690 నగదు స్వాధీనం

**న్యాల్‌కల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దోమ సుజిత్ తెలిపారు. ఎస్ఐ సుజిత్ దోమ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన నలుగురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో జూద గృహంపై దాడి జూదరులు తమ కాళ్లకు బుద్దిచెప్పే అవకాశం ఇవ్వకుండా ఆదుపులోకి తీసుకున్నామన్నారు. జూదరల వద్ద 15వేల 690 రూపాయల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ వివరించారు.

## బాధిత కుటుంబానికి నాగేష్ శెట్కార్ పరామర్శ

**నారాయణఖేడ్, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** నారాయణాఖేడ్ నియోజకవర్గం నారాయణాఖేడ్ మండలం సంజీవ్ రావు పేట్ గ్రామానికి చెందిన నారాయణాఖేడ్ నియోజికవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని సాయిలు తల్లి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి ఇంటికి ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ వెళ్లి గైని సాయిలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో నారాయణాఖేడ్ నియోజిక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు, పాండు, మేఘరం, సాయి చరణ్, సంజీవ్ రెడ్డి, కిషన్, నిరుడి భూమయ్య, బేగరి సాయిలు, నిరుడి నాగయ్య, గైని రాములు, నర్సింలు, రాజు, శ్రీకాంత్, బి. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు సామాజిక బాధ్యతతో కార్మికుల పక్షాన నిలబడాలి

### సిఐటియూ మహాసభలలో చుక్కా రాములు

**సదాశివపేట, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** సదాశివపేట పట్టణంలో ఆదివారం నాడు సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలు అట్టహాసంగా నిర్వహించ బడ్డాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటాలు ఉధృతంగా జరుగుతున్నాయ న్నారు. పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భంలో ఈ మహాసభ జరుగుతుందన్నారు. ఈ దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది సమ్మె నిర్వహించడం జరిగింది అన్నారు. కార్మిక హక్కుల సమస్యలపై రాజు లేని పోరాటాలు సిఐటి సంఘం నిర్వహిస్తుంది అని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను చూసుకోని కొడుకుల జీతాల్లో కోత విధిస్తామని సీఎం చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇలాంటి ఆలోచనలు సిఎం బుర్రలో తడుతున్నాయి. తల్లిదండ్రులను పిల్లలు ప్రేమతో చూసుకోవడం మన సంస్కృతిలో సహజం. దీన్ని చట్టపరంగా జీతం కోసమే బలవంతం చేయాలన్న ఆలోచన అసంబద్ధం అని విమర్శించారు. ప్రపంచంలోని సోషలిస్టు దేశాల్లో రిటైర్ అయిన పౌరుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. ఎర్రజెండా నీడలోనడిచే దేశాలలో వృద్ధుల సంరక్షణకు పూర్తి అండదండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి కాపిటలిస్టు దేశాలు కూడా తమ పౌరులకు ప్రోత్సాహకాలు, పెన్షన్ సౌకర్యాలు అందిస్తాయి కాని ఎక్కడా జీతాల కోతలు పెట్టడం వంటి చర్యలు ఉండవు, అని గుర్తుచేశారు. ఇలాంటి ఆలోచనలను ఎవరు ముఖ్యమంత్రికి సూచించారో అర్థం కావడం లేదన్నారు. ఎవరో చెబితే పాలకులకు అవే ఇష్టమైపోతున్నాయి. ఇది విడ్డూరమైన, అర్థరహితమైన ఆలోచన. ప్రజల సమస్యలు, వృద్ధుల బాధ్యతలు ఇవన్నీ సమాజం మరియు ప్రభుత్వ బాధ్యతగానే చూడాలి అని హెచ్చరించారు. అలాగే గత 20 ఏళ్లుగా కనీస వేతనం సవరించలేదని, అదే సమయంలో ధరలు పెరిగిపోతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పటి యాజమాన్యాలు ఇస్తున్న వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదు. కార్మికుల పిల్లల విద్య, వైద్యం, తల్లిదండ్రుల సంరక్షణ వంటి బాధ్యతలు తీవ్రమైన భారమయ్యాయి, అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక వర్గం జీవించాలంటే కనీస వేతనం రూ. 26,000 కంటే తక్కువ ఉండకూడదు. పాలకులకు నిజంగా సామాజిక బాధ్యత ఉంటే కార్మికుల పక్షాన నిలబడి వెంటనే చర్యలు తీసుకోవాలి అని వీరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ సిఐటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేశం, సాయిలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణకుమార్ పాండురంగారెడ్డి, బాగారెడ్డి, మాణిక్యం జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, మహిపాల్, నాగేశ్వరరావు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# లింగాయత్ సమాజ్ పట్టణ అధ్యక్షులుగా రాజశేఖర్ శెట్కార్



పట్టణ లింగాయత్ సమాజ్ అధ్యక్షులుగా ఎన్నికైన రాజశేఖర్ శెట్కార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ లింగాయత్ సమాజ్ నూతన అధ్యక్షులుగా రాజశేఖర్‌శెట్కార్ ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని బసవ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ లింగాయత్ సమాజ్ సభ్యులు పాల్గొని రాజశేఖర్ శెట్కార్‌ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజశేఖర్ శెట్కార్ పట్టణ అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఇది నాల్గవ సారి కావడం గమనార్హం. సమావేశంలో లింగాయత్ సమాజ్ నాయకులు రేకుళ్గి సుభాష్, శివశేఖర్ మడపతి, బసవరాజ్, రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**మర్కుక్, అక్టోబరు 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బ్యాగరి బాలకృష్ణ గత ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, మ్యాకల శ్రీనివాస్, జుట్టు సుధాకర్, సోమ వెంకటేష్, తడూరి మల్లేష్, కొట్టాల మహేష్‌లు ఉన్నారు.

